
కథ

# మహామాయా



-ఇందిర

ఆదివారం తెల్లవారుజామునే బెల్లు మోగింది. బాగా పొద్దెక్కే దాకా నిద్రపోదాం సెలవు కదా అనుకున్నానువసలు నేను. శ్రీమతి తలుపు తీసిన చప్పుడైంది. వచ్చింది ఎవరై వుంటారబ్బా అని చెవులు రిక్కించాను. "రండి బాబాయిగారూ! బస్సులో వచ్చారా?" అని పలకరిస్తోంది మా ఆవిడ.

"మామయ్య వచ్చాడన్నమాట" అనుకుని నేను కూడా లేచి వచ్చి ఆనందంగా పలకరించాను. నిద్ర ఎగిరిపోయింది.

మొహాలు కడుక్కుని శ్రీమతి అందించిన వేడి కాఫీ తాగుతూ కూచున్నాను.

"ఊఁ ఏమిటి మామయ్యాః ఇంకా విశేషాలు?" అని అడిగాను.


"ఆఁ నత్తనడక నడుస్తున్నాయి రెండు వ్యవసాయాలూ" అని ఆ కవి కృషీవలుడు నిట్టూర్చాడు.

"అయ్యో. అయినా ఒక్క కంప్యూటర్ రంగం తప్ప మిగిలిన అన్ని రంగాలూ అలాగే ఉన్నాయిలే మామయ్యా!" అన్నాను. ఆయన్ని కాస్త ఉత్సాహ పరచాలని ఈ మధ్యన ఏదో కావ్యం రాస్తున్నావన్నారు. పూర్తయ్యిందా?" అని అడిగాను

"ఆఁఆ పని మీదే మీ వూరొచ్చింది ఆ పల్లెటూళ్లో రైతాంగజనమే ఎక్కువమంది అక్షరాస్యతే తక్కువ ఇహ నా పుస్తకానికి ఆవిష్కరణసభ అక్కడ ఏర్పాటు చేసినా అట్టే రాణించదు ఇది వరకటి నా పుస్తకాలకి ఆవిష్కరణలే లేవు ఇది చాలా మంచి కావ్యం చాలా శ్రమపడి రాశాను ఇక్కడైతే చాలామంది పండితులున్నారు. వాళ్లు గుర్తిస్తారు. నాతోపాటు నా కావ్యం కూడా మట్టి పిసుక్కుంటూ అక్కడే పడి వుండకుండా నలుగురు పెద్దలూ చదివి ఆనందిస్తారు గదా" అన్నాడు మామయ్య.

రవి అని నా స్నేహితుడు చిన్నాహన్నా

# సభా విలాసం




కవితలు రాస్తుంటాడు. అతనికి ఫోనుచేశా రమ్మని వచ్చాడు.

మామయ్య విషయమంతా చెప్పా.

"అలాగే నాకు తెలిసిన సంస్థలు రెండు మూడున్నాయి. వాళ్లని కలుసుకుని మాట్లాడదాం" అన్నాడు రవి.

"తొందరగా స్నానాలు ముగించుకురండి బాబాయిగారూ! రాత్రి ఎప్పుడనగా తిని బస్సెక్కారో ఏమో వంట సిద్ధమైపోతోంది అన్నాలు తిని ఊళ్లో పనులు చూసుకోవచ్చు" అంటూ హెచ్చరించింది శ్రీమతి

రవి మమ్మల్ని 'నిరలంకార' అనే సంస్థకి తీసుకెళ్లాడు మొదట "ఇదేమిటి? సీతను గురించి ఇంకో కావ్యం రాశారా? ఇప్పటికే దేశం నిండా రామాయణాలు కుప్పలు తెప్పలుగా వున్నాయి. మళ్లీ సీతమీద కావ్యమేమిటి? ఊహూ జనం రిసీవ్ చేసుకోరేమో" అని పెదవి విరిచాడు ఆ సంస్థ కార్యదర్శి రఘురాం

ఆదిలోనే హంసపాదు అని మొదట్లోనే ఈ నిరుత్సాహం ఎదురయ్యేసరికి మామయ్య డీలా పడ్డాడు.

"ఆహా! అదికాదు అయిదువేలన్నా ఇవ్వకపోతే ఇలాంటి పాతకావ్యాలకి ఆవిష్కరణ చెయ్యలేం. అదీ చెప్తాంట" అన్నాడు ఆ కార్యదర్శి మెత్తబడి

ఓహో! డబ్బడగటానికొచ్చిన తిప్పలా ఇవి?" అనుకున్నాన్నేను."

"సీత పాతదేమిటండీ పైగా ఒక అయిదువేలతో ఆవిడ్ని కొత్త సీతను చేసేస్తారా?" మామయ్య ఎలాగో గొంతు పెగుల్చుకున్నాడు.

"మీ ఇష్టమడి ప్రస్తుతం వున్న ట్రెండ్ గురించి చెప్పాను" అన్నాడు కార్యదర్శి.

ట్రెండేమిటో మంచి సాహిత్యానికి? అనుకున్నాన్నేను.

"అయిదువేలు కష్టమండీ పాపం ఆయన పుస్తకం ప్రింటు చేయించుకోవడానికి పాతికవేలు అయింది. పైన ఇంకో అయిదు వేలంటే సన్నకారు రైతుకి కష్టం కాదండీ బేరం చేయసాగాడు రవి

"తెలిసిన మీరే అలా అంటే ఎలా? హాలు బుక్ చెయ్యాలా? బానర్ రాయించాలా? ఫొటోలు తీయించాలా వీడియో వుండాలా? ఇన్విటేషన్స్ అచ్చేయించి పంచాలా? పూలదండలు కొనాలా? ఇలా ఎన్ని ఖర్చులుంటాయి చెప్పండి మాకు?" అంటూ కార్యదర్శి నాలుగువేల అయిదువందల రూపాయలకైతే ఎలాగో సర్దుకుంటానన్నాడు.

సంతలో కూరగాయల బేరంలా ఇంకాసేపు సాగి చివరకాయన నాలుగువేల రెండువందలకి దిగాడు

చటుక్కున్న లేచా నేను "సరే. మిమ్మల్ని మళ్లీ కలుస్తాం కార్యదర్శిగారూ! సెలవు" అంటూ బయటకొచ్చేశా నాతోపాటు మామయ్యా, రవీ కూడా వచ్చారు

"ఇదేమిట్రా అబ్బాయి! ఆవిష్కరణకి అన్నేసివేలా? ఎక్కడ తేను? అహోరాత్రాలూ కష్టపడి కావ్యం రాసింది కాక దాన్ని అచ్చేయించుకోవడానికి పావులక్షా? నాలుగునెలలు ఆ ప్రెస్ చూట్టూ తిరిగి, ప్రూఫులు దిద్ది ఎన్నిసార్లు సరిచేసినా తీరా ప్రింటై వచ్చేసరికి కొన్ని తప్పులు వున్నాయని గునుపుగానే వుంది నాకు. మళ్లీ ఆవిష్కరణకింత డబ్బా? పోతన్నగారూ ఆ రోజుల్లో గనక రాయగలిగారు ..." అని తరతరాలాడాడు మామయ్య.

"అదేనండీ నా బాధనూ పుస్తకం రాయటం ఒక ఎత్తు అయితే ప్రింటింగ్ ఒక ఎత్తు. అక్షరాలా సెలక్షన్ కొన్నాళ్లూ అట్ట సెలక్షన్ కొన్నాళ్లూ బొమ్మ సెలక్షన్ కొన్నాళ్లూ ఏమిటో అదట్లా పరంపరగా నాలుగైదునెలలు సాగుతుంది తీరా పుస్తకం వచ్చాక అది నలుగురి చేతిలోకి వెళ్లాలంటే ఆవిష్కరణ తప్ప మార్గం లేదు" ఏం చేస్తాం వీళ్లేమో ఇట్ల చెట్టెక్కి కూచుంటారు. నా పుస్తకాలకి ఇది గొడవగానే వుంది. కాసుల వర్షం కురిపించకపోతే కావ్యం బయటకి రాదాయే శుభ్రంగా ఏ క్రైమ్ శృంగార నవలో సస్పెన్స్ థ్రిల్లరో, మాయా మంత్రజాలమో రాస్తే హాయిగా అమ్ముడైపోయేది దీనికి ముందు మాటలు పరిచయాలూ అవీ ఏం అక్కర్లేదు ఏమిటో శ్రీపతిగారూ! ఇంత మంచి కావ్యం రాసినందుకు గుర్తింపు లేకపోయింది గాక ఈ డబ్బు పిండటమొకటి? తీరా ఇంతా చేస్తే పుస్తకం మార్కెట్లోకి వచ్చాక ఎవరన్నా కొంటారా అని సందేహం టీవీ కొననిస్తుందా ఇదా? కవిత్వం కంటే వ్యాపారం మేలనిపిస్తోందండీ" అని రవి మనస్ఫూర్తిగా బాధపడ్డాడు.

తర్వాత ఇంకో ఇద్దరుముగ్గురు సంస్థాపకులు దగ్గరికి తీసుకెళ్లాడు కూడా.

ఇచ్చుకాల ఇందీవరాక్షిగారూ సయోధ్య అనే సంస్థ నడుపుతూ యథాశక్తి సాహితీ సేవ చేస్తున్నారట. ఆవిడని చూసి ఆశ్చర్యపోయినాం. తెలుగు మాట్లాడ్డమే సరిగా రాదావిడకి కానీ కిందటి నెలలో 'మహా వచన కవిత్వం' అనే పుస్తకం ఆవిష్కరించిందిట ఆవిడ మార్కెట్‌నించీ బస్సులో జనాన్ని తోలుకుని వచ్చిందిట ఆ కిందటి నెలలో "అరవై బిట్స్ ఆరు మర్డర్స్' అనే గ్రంథాన్ని పెద్ద హాలులో మంత్రిగారి చేత ఆవిష్కరింపించింది మంత్రిగారి మందీ మార్బలమే చాలా వుంటుందిట జనాన్ని తోలుకొచ్చే పని తప్పిందిట.

'రవి ఫరవాలేదు కాస్త స్పృహలో వున్నాడు గానీ నాకూ మామయ్యకీ ఆవిడ వాక్ 'ధోరణి'కి మతిపోయింది. "చెప్పండి. ఈ పుస్తకాన్ని ఫెమినిస్టు రాణి గారిచేత ఆవిష్కరణ జరిపిద్దామా లేక దేశంలోనే ప్రసిద్ధి పొందిన విప్లవ వీరుడిచేతనా? పోనీ సుప్రసిద్ధ సాహితీవేత్తతోనా? మంత్రిగారి చేతనా?" పెద్ద హాలు సుధీర్ఘ శరద్వాహినిలో సభ పెట్టించనా? లేక మినీహాలు మృదంగ భవంతిలోనా? మంత్రిగారైతే మినీహాలుకి రారు ఆయన డైరీ చూసి మనకి డేట్స్ ఇస్తారు మిగలిన వక్తలు మా సంస్థ వాళ్లే వుండాలా లేక వేరేవాళ్లా? వేరేవాళ్లుండి పెద్ద హాలై మంత్రిగారు రావాలంటే చాలా డబ్బవుతుంది. అంటే పదివేలే లేండి చిన్న స్థాయి వాళ్లతో మధ్య రకం వక్తలతో మధ్యరకం హాలులో ఆవిష్కరణకి ఏడువేలవుతుంది లారీకి లేకపోతే బస్సుకి వేరే అవుతుంది. కెమేరా దండలు మీరు తెచ్చుకోండి శాలువాలు మేం తెస్తాం. పేపర్లో ఫొటో రావాలంటే సరే పెద్దహాలు మినీ రచయితకైతే ఇంతా చిన్న హాలూ పెద్ద ఆవిష్కరణా అయితే...." వామ్మో! ముత్యాల ముగ్గులెవెళ్లో భాష సరిగ్గా రాకపోయినా ఆవిడ చక చకా చెప్తూంటే నిర్ఘాంతపోయాం ఏం వాగ్ధాటి! ఏం హగ్ధాటి!"

"అమ్మో! మిమ్మల్ని తర్వాత కలిసి ఏ విషయమూ చెప్తాం" అన్నా నేను చేతులు జోడించి "చూడండి మొమెంటోలు మీరు తెచ్చుకుంటే కొంత కన్సెషనుంటుంది" అందామె.

మూడో ప్రయత్నంగా 'బోధి సత్వచైత్య' సంస్థా వ్యవస్థాపకురాలు కేడి లక్ష్మీ మహామాయగారి దగ్గరికి తీసుకెళ్లాడు రవి 'కేడీ దగ్గరికెందుకురా' అని మామయ్య భయపడ్డాడు గానీ కేడీ అంటే మరేం లేదండీ శ్రీపతిగారూ! కులుకుడాబుల అని అర్థం వాళ్ల తల్లిగారు ఎవర్నో కవిని సంప్రదించి ఈవిడకి కుందరదన అనే పేరు పెట్టుకుందిట. ఆవిడ అత్తగారి పేరు మాలక్ష్మమ్మ. ఆవిడ పూరుకోదుగా తన పేరు పెట్టకపోతే అందుకని శ్రీ మహాలక్ష్మి కుందరదన అని పేరు పెడ్తే ఈవిడ ఈ సంస్థ స్థాపించాక బుద్ధుడి తల్లి మాయాదేవి గనక కాస్త గొప్ప చేసి మహామాయ అని మార్చుకుందిట.

"అంతేనా? మేం ఇంకో రకంగా అనుకున్నాంలే"అన్నా.

"ఓహో మాయ చేయుటంలో గొప్ప అనో" రవి నవ్వాడు ఆపుకోలేక.

లక్ష్మి మహామయా కేడీ గారు గొప్ప బందోబస్తుగా కుర్చీకి సరిపడా వున్నారు. "రండి రండి మీలాంటి వారికోసమే సిద్ధమైంది మా బోధిసత్వచైత్య.

"రేట్లు చూసి మీరు భయపడక్కర్లేదు. మీకు ఏ రేటు కావాలంటే ఆ రేటులోనే సభ జరిపించేద్దాం పేపర్ పబ్లిసిటీ వుంటుంది బాగా మాకు మా సంస్థ అయితే, మీకు చాలా లాభం" అంది తేనేలొలుకుతున్నట్టు మాట్లాడ్తూ శ్రీ మహాలక్ష్మీ కుందరదనా మహామాయగారు మొమెంటో శాలువాలు మీరు తెచ్చుకోండి. పూలమాలలూ, బేనరూ మేము ఏర్పాటు చేస్తాము. పాతికమంది పట్టే హాలుకైతే పదిహేనువందలివ్వండి చాలు" అందావిడ ఎంతో ఉదారంగా.

"నువ్వు పప్పు తీసుకురా నేను పూక తెస్తాను. రెండూ కలిపి పూదుకుతిందాం" అన్న సామెత గుర్తొచ్చిందినాకు.

"మరి వందమంది పట్టే హాలుకి ఎంత?" అని అడిగాను.

"ఇన్విటేషన్స్ మాటేమిటి?" అని అడిగాడు రవి.

"ఇన్విటేషన్స్ ఎలా వేయించాలో నేను రాసిస్తాను మా సంస్థలోని ముఖ్యులందరి పేరూ అందులో రావాలి. వందమంది పట్టే హాలుకి అయిదువేలివ్వండి చాలు. అన్నట్టు మీ పుస్తకాలొక

## వంటలనటి!



ఇదేమిటీ, తమాషాగా వుందనుకుంటున్నారు కదూ? బాలీవుడ్ హీరోయిన్లు రతీఅగ్నిహోత్రి, పూనమ్‌ఢిల్లాన్, నీతూసింగ్ అప్పుడప్పుడూ హిందీ ఛానల్స్‌లో వంటల కార్యక్రమం నిర్వహిస్తూ కనబడుతుంటారు జనానికి. వారి అడుగుజాడల్లో నడుస్తూంది "చుమ్మా చుమ్మా" సుందరీ, హాట్ సెక్స్‌బాంబ్‌గా పేరుపడిన కిమీకాట్కర్. ఎక్కువగా టార్జాన్ చిత్రాల్లో చేసింది కిమి. నాటి అమితాభ్‌బచ్చన్, నేటి సల్మాన్‌ఖాన్‌ల సరసన హీరోయిన్‌గా నటించిన ఘనత కూడా కిమికే దక్కుతుంది. ఇక గ్లామర్ పాత్రలు లభించే అవకాశం లేనందున పాపం, ఇట్లాంటి కార్యక్రమాలు చేస్తూందా ఏమిటి? ఎక్కడెంత కీర్తి సంపాదించుకున్నా, మహిళలకు వంటింట్లో పనిచేయక తప్పదు కదా! అందుకే కిమి కూడా తన సీనియర్ల దారిలోనే నడుద్దామనుకుంటూందిట!

ఎస్.

ఇరవై ఇవ్వండేం" అంది మహామాయ ప్రసన్నంగా.

"ఆ౯ మొమెంటోలు శాలువాలూ వగైరా మేం తెచ్చుకున్నాక ఇంకా అయిదువేలా?" మామయ్య గొంతులో కోపం దాగలేదు

"అదేమిటండీ అయిదువేలకి అంత రాద్ధాంతం చేస్తారు? మొన్న కలవాణి గారికి కనకాభిషేకం చేశాం కదా ఆవిడ యాభై వేలిచ్చారు. మా గొప్ప ఘనమైన మనిషిలేండి వేదవతమ్మ గారికి సింహ తలాటం తొడిగామా దానికావిడ పాతికవేలిచ్చారు. ఊరికె వెండిది చేయించి బంగారపు పూతపూయించాం అంతే" అన్నది మహామాయ జాలిగా.

"వాళ్లంతా ఎవరు?" అని అడిగాడు మామయ్య అయోమయంగా తెలుగుదేశంలో ప్రసిద్ధులందరి కవిత్వాలూ చదివాడాయన పేపర్లే వినలేదుట. "ష్. నువ్వుండు మామయ్యా!" అని సైగచేసి 'ఆ ఇన్విటేషన్లయినా మీరు పెట్టుకోండి పోనీ" అన్నా ఆవిడతో.

ముందు ఇన్విటేషన్ కాపీ రాసిస్తున్నాను. మీ దగ్గరుంచండి. తర్వాత మాట్లాడదాం. అని ఆవిడ రాసిచ్చింది.

ముఖ్య అతిథి ఫలానా
పుస్తక పరిచయం ఫలానా
బహ్మతి ప్రధానం ఫలానా
ఆవిష్కరన ఫలానా
సభ్యులు మల్లావర్జుల చినపాపాయమ్మ కార్యదర్శి బావన ఆత్మీయ అతిథి సోమేస్వరి

ఆ తప్పుల తడకకి మామయ్య మూర్ఛపోతాడేమో అని ఆ పేపరు లాగేసుకుని జేబులో పెట్టుకున్నాను.

ఇంతలో మామయ్యలాగే ముతక ఖద్దరు పంచె, లాల్చీ వేసుకున్న వ్యక్తి వచ్చాడు. "మహా మాయాదేవీ! నీది మయసభ మయాసభానూ నా గ్రంథావిష్కరణకి అయిదువేలు పుచ్చుకున్నావుగా ముద్ర శుద్ధిగా పైగా నా దగ్గిర తీసుకున్న ఆరు శాలువాలూ మొమెంటోలూ ఎక్కడ దాచావు. వక్తలకివ్వనే లేదే. ఇన్విటేషన్లకి వేరే డబ్బు తీసుకున్నావు. వాటినిండా తప్పులే. ఒక్కలైనా నువ్వు పోస్టు చేసావా అసలు? ఎన్నిసార్లు ఫోను చేసినా చిక్కావా? సినిమా నటులకి సన్మానం చేస్తున్నావనీ అదనీ ఇదనీ ఇంట్లో వాళ్లు చెప్తారు ఎన్ని ఫొటోలు తీశావమ్మా నాలుగంటే నాలుగు హు పేపరు వాళ్లకి నేనే చెప్పుకుంటిని ముఖ్య వక్తల్ని నేనే పిల్చుకొస్తిని. పైగా స్టేజి మీద మీ సంస్థ వాళ్లని కూచోబెట్టి వాళ్లకి మటుకు పూలదండలేస్తావా? నేను పిల్చుకున్న పండితులకి దండవెయ్యబోతూంటే" వద్దు వద్దు వాళ్లకి అని ఆపేస్తావా? మర్నాడు ఎండిపోయిన ఆ దండల్ని నీనెత్తినవేసుకుని కొట్టుకుంటావా? ఇంత అపచారం ఎక్కడైనా వుంటుందా? ఒక్కోపాపానికి ఒక్కో శిక్ష వుంటుంది నరకంలో కానీ నువ్వు చూపిన బంతిలో బలపక్షానికి ఈ జన్మలో పక్షపాతం శిక్ష నరకంలో ఏం శిక్షో మరి ఆగు నన్ను మాట్లాడనీ... నీకిచ్చిన డబ్బుగాక నాకు రెట్టింపు ఖర్చయింది. పుస్తకం వేయించుకున్న డబ్బు అప్పు తెచ్చాగా జదాని పక్కన మరికాస్త చేరింది. వ్రతం చెడ్డా ఫలం దక్కలేదు. అంతా అభాసు అయింద నీ ధనదాహంతో. ఈ దేశంలో ఈ కాలంలో కవిగా పుట్టటం కంటే గాడిదగా పుట్టటం నయం ఛీ డబ్బు పిండుకోవడానికి సభలా? కవిత్వం వ్యాపారమా? నేనేం దయ్యం రచయితలచేత రాయించలేదే. ప్రతి అక్షరం రక్తం ఒడ్చి రాసిన నా బోటి చిన్న ఉద్యోగస్తుడి డబ్బు నీకు అరుగుతుందా తల్లీ! నీక్కాస్త పాప భీతి వుంటే ఎంత బావుండేది? నీకు కాసిని అక్షరాలొస్తే ఎంత బావుండేది? అక్షరాలురాని నీకు సరస్వతీ వైభవం గురించి పాపం ఎలా తెలుస్తుందిలే. నాదే తప్పు. నీచేత సభ పెట్టించటం. నీ మహామాయా విలాసం ప్రజలకి తెలీదులే అని విర్రవీగకు దేవుడికి తెలుసుగా. మాలాంటి బడుగుజీవుల డబ్బుగంజి పుట్టి కట్టుకుని పూరేగు. పైగా నా పుస్తకావిష్కరణ సభకి మీ అమ్మాయి నాట్యం, మీ అబ్బాయి మిమిక్రీ, మీ బావగారి జీళ్లపాకం ఉపన్యాసం పెట్టించావు అదనపు ఆకర్షణలంటూ. ఇలాంటి చమ్కీ మెరుపులు నా పుస్తకానికి అక్కర్లేదని మొత్తుకుంటే వినవాయె. వెర్రి మొర్రి వ్యాపార ఆకర్షణలతో నిలిచే సాహిత్యం ఏ పాటిది? కాలక్షేప సాహిత్యం రాయటం దేనిక్? ప్... నా ఘోష అరణ్యరోదనయే" అరసికాళి మోలనరసకావ్యము౯ జెప్ప మా తలను వ్రాయవలదు వలదు' అని అందరి కవులకి మల్లే నేనూ బ్రహ్మని ప్రార్థిస్తున్నా...." కోపంతో బుసలు కొడుతూ ఆయన మాట్లాడుతుంటే మాకు మతులు పోయాయి.


"మహా పెట్టావు లేవయ్యా ఏడువేలు. అబ్బో. ఇంతోటి డబ్బుకి సభబాగా కూడా చెయ్యాలా? రామయ్యా! ఈ కవిగాణ్ణి బయటకి గెంటు" అంటూ పనివాణ్ణి పిల్చింది మహామాయ.

మేము గబుక్కున బయటికొచ్చేశాం "కాటుక కంటినీరు చనుకట్టు పయింబడనేల యేడ్చెదో సరస్వతీ! నిన్నా కటికింగొని పోయి అల్లకర్ణాటకిరాట మహా మాయలకమ్మ! త్రిశుద్ధిగనమ్మ భారతీ!" అంటూ సంచీలో పెట్టిన తన పుస్తకాలు రోడ్డు మీద విసిరి కొట్టసాగాడు మామయ్య. మామయ్య వాలకం చూసి భయమేసింది నాకు. రవీ నేనూ చెరో పక్కనా పట్టుకున్నాం

"మా ఇంట్లో సభ పెట్టిద్దాం శ్రీపతిగారూ! సంస్థల ద్వారానే సభ పెట్టించాలి అన్నవాళ్లు మూర్ఖులు. నాకు తెలిసిన ఇద్దరు ముగ్గురు కవుల్ని పిలుస్తాను. వాళ్లల్లోనే ఒకళ్లని ఆవిష్కరించమందాం పుస్తకాన్ని. మా కాలనీ వాళ్లంతా తప్పకుండా వస్తారు. ఆ జనంచాలు. ఈ సంస్థల విష సంస్కృతి నిక్కడే వదిలేసి నూతనత్వానికి శ్రీకారం చుడదాం" అన్నాడు రవి ఆర్ద్రంగా ధైర్యంగా.

## స్టార్ కాదు, కొత్తముఖంకావాలి!

అనుకున్నట్టే ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు వాసూభగ్నానీ. ఇటీవల విడుదలైన కొత్తచిత్రం 'ముఝే కుఛ్ కహనా హై'లో కనిపించే కొత్తనటుడు నిన్నటి 'జంపింగ్ జాక్' జితేంద్ర కుమారుడు తుషార్కపూర్. అసలతన్ని తీసుకోవాలనే ఐడియా ఎలా వచ్చిందని ఎవరో అడిగితే, "అసలు అది ఓ సౌత్ సినిమా ఆధారంగా బాబీదేవల్ను హీరోగా పెట్టి తీస్తున్నారు. రషెస్ చూసినప్పుడు నాకు ఆ చిత్రానికి కావలసింది ఒక కొత్త నటుడు కానీ, ఓ స్టార్ కాదని అనిపించింది. జితేంద్ర కొడుకైతే ఆ పాత్రకు సరిపోతాడనిపించి, తుషార్ను తీసుకున్నాను. అతను చక్కగా చేశాడు. పైగా ఈ చిత్రం తాలూకు పబ్లిసిటీ వల్ల తుషార్కు పది చిత్రాల్లో ఆఫర్స్ వచ్చాయంటే, మరి అతను ఎలా చేసుంటాడో నేను ప్రత్యేకంగా చెప్పే పని లేదు" అంటున్నాడు వాసూభగ్నానీ. ప్రేక్షకుల తీర్పుకూడా బాగానేవుంది మరి!



ఎస్.